**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ గురువారం 7 మార్చి 2025 పేజీలు : 4 వెల : 2.00

## కొమరయ్య, అంజిరెడ్డికి ప్రధాని మోదీ అభినందన




తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. కరీంనగర్–నిజామాబాద్–ఆదిలాబాద్–మెదక్ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీలుగా ఆ పార్టీకి చెందిన అభ్యర్థులు ప్రత్యర్థులను మట్టికరిపించారు. ఈ నేపథ్యంలో కొత్తగా ఎన్నికైన మల్క కొమరయ్య, అంజిరెడ్డిని ప్రధాని మోదీ అభినందించారు. బీజేపీకి మద్దతుగా నిలిచిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలతో కలిసి పనిచేస్తున్న తమ పార్టీ కార్యకర్తలను చూసి గర్విస్తున్నానన్నారు. కరీంనగర్–ఆదిలాబాద్–నిజామాబాద్–మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గపు ఎమ్మెల్సీలుగా బీజేపీ అభ్యర్థులు చిన్నమైల్ అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. కొమరయ్య విజయం రెండు రోజుల క్రితమే ఖరారుకాగా, పట్టభద్రుల ఫలితం బుధవారం వెలువడింది. కాగా, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపులో ఫలితం తేలకపోవడంతో.. రెండో ప్రాధాన్య ఓట్లతో అంజిరెడ్డి గెలుపొందారు.

## తిరుమల అన్నప్రసాదంలో కొత్తగా వడ



తిరుమలలో అందించే శ్రీవారి అన్నప్రసాదంలోకి మరో కొత్త వంటకం చేరింది.. నేటి నుంచి వడను కూడా మెనూలో చేర్చారు. ఈ మేరకు శెనగపప్పు వడల్ని వడ్డింపు కార్యక్రమం టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి ప్రారంభించారు. ముందుగా వడల్ని స్వామి అమ్మవార్ల చిత్రపటాలు వద్ద ఉంచి పూజలు నిర్వహఇంచారు. అనంతరం టీటీడీ ఛైర్మన్, ఈవో, అదనపు ఈవోలు భక్తులకు స్వయంగా వడలు వడ్డించారు. వడలు రుచిగా, కమ్మగా ఉన్నాయంటూ భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. టీటీడీ ఛైర్మన్ బాధ్యతలు స్వీకరించాక అన్నప్రసాదం మెనూలో అదనంగా ఒక పదార్థం పెట్టాలని ఆలోచన తనకు వచ్చిందన్నారు బీఆర్ నాయుడు. తన ఆలోచనను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానని.. ఆయన అంగీకారంతో వడల్ని అన్నప్రసాదంలో ప్రవేశపెట్టామన్నారు. నాణ్యమైన దినుసులతో భక్తులు రుచికరమైన అన్నప్రసాదాలను వడ్డిస్తున్నారని.. ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రతిరోజు 35 వేల వడల్ని భక్తులకు వడ్డిస్తామన్నారు. భవిష్యత్తులో ఈ సంఖ్యను మరింతగా పెంచి, భక్తులకు రుచికరమైన భోజనం అందిస్తామన్నారు. గతేడాది నవంబర్‌లో జరిగిన టీటీడీ పాలకమండలి సమావేశంలో.. తిరుమల అన్న ప్రసాదంలో వడను కూడా చేర్చాలని నిర్ణయించారు. ఈ మేరకు ఈ ఏడాది జనవరిలో ప్రయోగాత్మకంగా మసాలా వడను అన్న ప్రసాదంలో వడ్డించారు. ముందుగా టీటీడీ ట్రయల్ రన్ నిర్వహించారు. జనవరిలో ఉల్లి, వెల్లుల్లి లేకుండా 5 వేల వడలను తయారు చేసి భక్తులకు వడ్డించిన సంగతి తెలిసిందే. కొన్నిరోజుల పాటు భక్తులకు వడ తయారు చేసి వడ్డించి ఫీడ్ బ్యాక్‌ను తీసుకున్నారు. భక్తుల నుంచి వడ బావుందనే ఫీడ్‌బ్యాక్ రావడంతో టీటీడీ అన్నప్రసాద మెనూలో మసాలా వడను చేర్చాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే టీటీడీ అన్నదానంలో అదనంగా మసాలావడను చేర్చి భక్తులకు నేటి నుంచి వడ్డిస్తున్నారు.. భక్తులు కూడా వడ రుచిగా ఉందని చెబుతున్నారు.

## త్వరలోనే బీజేపీకి రిటర్న్ గిఫ్ట్ శ్రీధర్ బాబు




ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఫెవికాల్ బంధం బయటపడిందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై గాంధీభవన్ లో ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పని చేశాయని బీఆర్ఎస్ బలం అంతా కూడా బీజేపీ సపోర్ట్ చేసిందన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని ఆ రెండు పార్టీలు కలిసి ఓడించాయన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా కాంగ్రెస్ పార్టీకి రంజాన్ గిఫ్ట్ ఇచ్చామని బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. మేం బీజేపీకి ఎన్నో గిఫ్టులు ఇచ్చాం. బీజేపీ, బీఆర్ఎస్ కలిసీ రంజాన్ గిఫ్ట్ ఇచ్చాయా? అని ప్రశ్నించారు. త్వరలో మరో పండగ వస్తుందని అప్పుడు మేము బీజేపీకి రిటర్న్ గిఫ్ట్ ఇస్తామన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణలో గెలిచిందా? అని ప్రశ్నించారు.

## వేములవాడ రాజన్న హుండీ ఆదాయం రూ.2.31కోట్లు




రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం హుండీ గురువారం లెక్కించారు. 14 రోజులకు రాజన్న హుండీ ఆదాయం రూ. 2కోట్ల 31లక్షలు వచ్చినట్లు ఆలయ ఈవో వినోద్ రెడ్డి తెలిపారు. ఆలయ ఓపెన్ స్లాబ్ లో పోలీసు భద్రత నడుమ అధికారులు, సిబ్బంది హుండీ ఆదాయం లెక్కించారు. రూ. 2కోట్ల 31లక్షల 65వేలు నగదు, 201గ్రాముల బంగారం, 16కిలోల 200గ్రాము వెండిని స్వామివారికి కానుకగా భక్తులు సమర్పించినట్లీ అధికారులు తెలిపారు. ఏసీ ఆఫీసు పరిశీలకులు సత్యనా రాయణ, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, శివ రామకృష్ణ భజన మండలి సభ్యులు ఉన్నారు.

## కూలి పనులకు వెళ్తున్న బొలెరో వాహనం బోల్తా

## ఒకరు మృతి, 28 మందికి గాయాలు




వరంగల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కూలి పనులకు వెళ్తున్న బొలెరో వాహనం బోల్తా పడగా ఒకరు మృతి చెందారు. ఈ ఘటనలో 28 మందికి గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జీడిగడ్డ తండా కు చెందిన కూలీలు పనుల నిమిత్తం వేరే ప్రాంతానికి వెళుతుండగా వాహనం బోల్తా పడింది. నర్సంపేట మండలం ఇటుకాల పల్లి వద్ద ప్రమాదం జరిగింది. తెల్లవారుజామున సంఘటన జరుగగా పరిమితికి మించి వాహనంలో కూలీలను ఎక్కించుకున్నారు డ్రైవర్. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## పూలు పేరుతో రూ.2 వేలు ఫోన్ పే

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్ల కోసం టీచర్లకు డబ్బులు




ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముగియడంతో అభ్యర్థులు ప్రలోభాలకు తెరతీశారు. ఎన్నికలకు ఒకరోజు ముందు ఓటర్లకు నగదు, మద్యం పంపిణీ మొదలుపెట్టారు. ఒక అభ్యర్థి పక్షాన గుర్తుతెలియని వ్యక్తులు నల్గొండ జిల్లా ప్రాంత టీచర్లకు రూ. 2 వేల చొప్పున ఫోన్ పే చేసి 'పూలు' అని మెసేజ్ పంపారు. అయితే, కొంతమంది టీచర్లు వాటిని తిరస్కరించి రిటర్న్ పంపించారు. మరొక సంఘానికి చెందిన అభ్యర్థి తరఫున భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రూ. 1000, ఖమ్మంలో రూ 2వేలు, మహబూబాబాద్ జిల్లాలో రూ. 5 వేలు పంపిణీ చేసినట్లు సమాచారం. జాతీయ పార్టీ తరఫున బరిలో ఉన్న అభ్యర్థి ఇంటింటికి రూ. 2 వేల నుంచి రూ. 5 వేల దాకా పంపిణీ చేస్తున్నట్లు తెలుస్తోంది. డబ్బుల పంపిణీపై కలెక్టర్?కు ఫిర్యాదు. టీచర్లకు డబ్బుల పంపిణీ పై యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి.. వరంగల్, ఖమ్మం, నల్గొండ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠికి ఫిర్యాదు చేశారు. ఓటర్లకు ఫోన్ పే ద్వారా పంపించిన స్క్రీన్ షాట్స్ ను అందజేశారు. గుర్తుతెలియని వ్యక్తులు ఎందుకు నగదు పంపిణీ చేశారో విచారణ చేపట్టాలని కోరారు. ఎన్నికల కమిషన్ డబ్బు పంపిణీని అడ్డుకోవాలి. పోటీలో ఉన్న అభ్యర్థులు తాము దిగజారి.. ఉపాధ్యాయుల విలువను దిగజారుస్తున్నారని టీఎస్ యూటీఎఫ్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు బక్క శ్రీనివాసా చారి, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు తాము చేసిన సేవలను వివరించి ఓట్లడగటం కాకుండా డబ్బు పంపిణీ చేసి గెలవాలనుకోవటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు. ఎన్నికల కమిషన్ డబ్బు పంపిణీని అడ్డుకోవాలని, పంపిణీ చేసే అభ్యర్థులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. టీచర్లు తాయిలాలను తిరస్కరించాలని.. ఇలా డబ్బుతో ఓట్లను కొనే అభ్యర్థులకు తగిన విధంగా బుద్ధి చెప్పాలని, తమ వృత్తి గౌరవాన్ని కాపాడాలని వారు పిలుపునిచ్చారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని పరిశీలించిన అదనపు కలెక్టర్ వీరారెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 06 / మన వార్త జిల్లా ప్రతినిధి**

గురువారం రోజు యాదగిరిగుట్ట మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల , ఆలేరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్ష నిర్వహణను రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి సందర్శించి , ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. విద్యార్థులు భయందోళన చెందకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష వ్రాయలన్నారు. విద్యార్థులు పరీక్షకు ఎంతమంది హాజరయ్యారని సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు , తాగునీటి వసతి , మెడికల్ సిబ్బంది యొక్క పనితీరును పరిశీలించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున మెడికల్ సిబ్బంది ఎక్కువ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా నిర్వహించి పరీక్ష పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రణవ్



**-గ్రామదేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి...**

**వీణవంక, మార్చి6(మనవార్త )**

కరీంనగర్ జిల్లా వీణవంక మండల పరిధిలోని బేతిగల్ గ్రామంలో జరుగుతున్న భూలక్ష్మి,మహాలక్ష్మి, బొడ్రాయి,సహిత పోచమ్మ తల్లుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరిని కంటికి రెప్పలా కాపాడుకునే గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమపూజలో పాల్గొనడం సంతోషాన్ని కలిగించిందని, గ్రామంలోని ప్రజలందరూ రావడం వలన గ్రామమంతా భక్తి పరవశంతో సందడిగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. ప్రతిష్ఠ మహోత్సవానికి తనవంతు సహకారాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బేతిగల్ గ్రామశాఖ కాంగ్రెస్ నాయకులు,వీణవంక మండల నాయకులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాది మృతి పట్ల బార్ అసోసియేషన్ సంతాపం



**-బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం...**

**వేములవాడ మార్చి 06 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది చర్ల ఆనంద్ కుమార్ మృతి పట్ల గురువారం బార్ అసోసియేషన్ హాల్లో ఆయన చిత్రపటానికి తోటి న్యాయవాదులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్ పల్లి గ్రామానికి చెందిన చర్ల ఆనంద్ కుమార్ 1960 లో జన్మించి, 2006లో న్యాయవాద పట్టా చేపట్టి, ఎంతోమంది కక్షిదారులకు న్యాయ సేవలు అందించడం జరిగిందని, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏజీపీలు పుప్పాల భాను కృష్ణ, బొడ్డు ప్రశాంత్ కుమార్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, రేగుల దేవేందర్, విద్యాసాగర్ రావు, పిట్టల మనోహర్, పుత్తూరు అనిల్ కుమార్, పురుషోత్తం, కిషోర్ రావు, గోపికృష్ణ, పెంట రాజు, నక్క దివాకర్, మాదాసు దేవయ్య, గుజ్జ మనోహర్ ,బీమా మహేష్, నరాల శ్రీనివాస్, రేగుల రాజ్ కుమార్, మనోహర్, మహేష్,అనిల్ ,మల్లేష్ ,జనార్ధన్ ,శ్రీకాంత్ ,ఆదిత్య, నాగేంద్రబాబు ,మహిళా న్యాయవాదులు అన్నపూర్ణ తదితరులున్నారు.

## బిజెపి నాయకులు సంబరాలు....



**జమ్మికుంట, మార్చి 06( మన వార్త ప్రతినిధి):**

పట్టభద్రులు,టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపరచిన అభ్యర్థులు ఘనవిజయం సాధించడంతో పార్టి శ్రేణులు సంబరాలు ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షులు కొలకాని రాజు ఆద్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తా లో బిజెపి నాయకులు టపాసులు కాల్చి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు హాజరై మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ డబ్బులు పంచిన గెలవలేదని, సిట్టింగ్ స్థానాలు కోల్పోయిందని, సంవత్సర కాలంలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేయడం విఫలమైందని, నిరుద్యోగ, టీచర్ ల 317 జీవో రద్దుకు బండి సంజయ్ అన్న గారు రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో గత సంవత్సరం ప్రభుత్వం పై పోరాటం చేశారని, అక్రమ కేసులు పెట్టి బండి సంజయ్ బీ జైలుకు పంపింది నిరుద్యోగ యువత, టీచర్లు గుర్తించి బిజెపి బలపరిచిన ఇద్దరు ఎమ్మెల్సీలను గెలిపించారని, రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపు ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు, ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు రంగు భాస్కర చారి, ఆకుల రాజేందర్, మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్, అప్పం మధు, కైలాసకొటి గణేష్, బచ్చు శివన్న, కొండ్ల నగేష్, మూకుంద సుధాకర్, కొండపర్తి ప్రవీణ్,మోడం రాజు, ఉడుగుల మహేందర్, పల్లెపు రవి, ఉడుగుల రవి, రాజేష్ ఠాకూర్, శ్రీవర్తి ప్రవీణ్, అఖిల్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్




**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 06 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంని గురువారం రోజు ఆకస్మికంగా సందర్శించిన యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత రావు. డాక్టర్ లు మరియు సిబ్బంది సమయానికి రావాలని సూచించారు. వసతులు ఎలా ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. హాస్పిటల్ లో సానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని , ఎంపీడీఓకి ఆదేశాలు జారీ చేశారు. ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లొద్దని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కమలమ్మ అనే ప్రెగ్నెంట్ ఉమెన్ ని రాజాపేట ఆసుపత్రి నుండి జిల్లా ఆసుపత్రికి పంపిస్తే అక్కడ సిబ్బంది వచ్చిన పేషంట్స్ పై దురుసుగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సమీక్షా సమావేశం...



**-పలు సూచనలు చేసిన చైర్మన్ అవేస్ చిస్తి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 06 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎండి. అవైస్ ఉర్ రెహమాన్ చిస్తి ఆధ్వర్యంలో గురువారం రోజు జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం సుధీర్ , జిల్లాలోని అన్ని మండలాలలో గల శాఖ గ్రంథాలయాలలో పని చేయుచున్న గ్రంథా పాలకులు పార్ట్ టైం వర్కర్స్ , పార్ట్ టైం స్వీపర్స్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు తగు సూచనలు చేస్తూ సమయపాలన పాటించాలని గ్రంథాలయాలు ఉదయం సాయంత్రం పనివేళలో తెరిచి ఉండవలెనని తెలిపారు. స్థానిక గ్రామపంచాయతీల నుండి గ్రంథాలయ సెస్సు వసూలుకు కృషి చేయాలని తెలుపడం జరిగింది. అదేవిధంగా గ్రంథాలయాలలో నూతన సభ్యులను చేర్పించ వలెనని సూచించారు. త్వరలో మోత్కూరు , బొమ్మలరామారం శాఖ గ్రంథాలయాలకు నూతన ఫర్నిచర్ కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. జిల్లాలోని అన్ని గ్రంథాలయాలలో బయోమెట్రిక్ హాజరు విధానాన్ని ప్రవేశపెడతామని , రీడర్స్ కోరిన పుస్తకాలను కొనుగోలు చేయుటకు ప్రతి గ్రంథాలయములో ఆన్ డిమాండ్ రిజిస్టర్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రంథాలయాల పరిసరాలను , అలాగే లోపల పరిశుభ్రంగా ఉంచాలని ఉద్యోగులకు సూచించారు.

## మృతుల దేహానికి నివాళులుఅట్టికుటుంభానికి పరామర్శ 5000 ఆర్థిక సహాయం



**మార్చ్.06. మన వార్త ప్రతినిధి**

**-మాజీ రంగారెడ్డి జిల్లా ఎంపిటిసి ఫోరమ్ జిల్లా అధ్యక్షులు,డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి...**

కడ్తాల్ పట్టణ కేంద్రంలోని 2వ వార్డుకు చెందిన మూత్తి ముసలయ్య అనారోగ్యంతో మృతి చెందిన సందర్భంగా వారి మృత దేహానికి నివాళులు అర్పిస్తూ 5000/- ఆర్థిక సహాయం చేసిన మాజీ రంగారెడ్డి జిల్లా ఎంపిటిసి ఫోరమ్ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాధితులు మరియు కుటుంబ సభ్యులు ఎవరు అధైర్యపడవద్దని, ఏ ఆపద వచ్చినా నేను ఉన్నాను అంటూ కుటుంబ సభ్యులందరికీ మనోధైర్యం చెపుతూ అన్ని రకాలుగా ఆదుకుంటామని అన్నారు. మీకు ఏ సమస్య వచ్చినా నేను కానీ మా కాంగ్రెస్ పార్టీ నాయకులు అందుబాటులో ఉంటారని, అలాగే మీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వ అండ ఎప్పటికీ ఉంటుందని, ప్రభుత్వ పరంగా కూడా అన్ని విధాలుగా ఆదుకుంటామని ధైర్యంఇచ్చారు. ఈకార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, సేవాదళ్ మండల అధ్యక్షులు లక్ష్మయ్య, నాయకులు జాంగిర్ అలీ,జహంగీర్ బాబా, మాదారం గ్రామ మాజీ సర్పంచ్ వార్డు సభ్యులు మంకీ శ్రీను,తుప్పరి మహేష్, ఎర్రోళ్ల శ్రీకాంత్, రామకృష్ణ, శరత్, ఎర్రోళ్ల మహేష్, శ్రీను, కాలే శ్రీకాంత్, అంజయ్య , జంగయ్య, శ్రీశైలం, మహేష్, మణికిరణ్, శ్రీకాంత్ గౌడ్, నర్సింహ, వెంకటయ్య , చెన్నయ్య, జంగయ్య, కుల పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ విజయం పై వేములవాడలో బిజెపి నేతల సంబరాలు



**వేములవాడ మార్చి 06 (మన వార్త ప్రతినిధి జయారపు శ్రీధర్ )**

బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ విజయం సందర్భంగా బిజెపి పట్టణ ఆధ్వర్యంలో ప్రతాప రామకృష్ణ సారధ్యంలో బిజెపి పార్టీ తరఫున పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి ప్రజలకు స్వీట్లు పంచిపెట్టి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ ప్రజల మనసులు తెలుసుకొని పట్ట బద్రులు పెద్ద ఎత్తున బిజెపికి మద్దతు తెలిపి చిన్నమైల్ అంజిరెడ్డిని గెలుపు ఇవ్వడం రానున్న మున్సిపల్ ఎన్నిక కావచ్చు రాష్ట్ర ఎన్నికలు కావచ్చు బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని తెలియజేశారు. ఈ ప్రక్క రాష్ట్రం లో మాదిరిగా ముందు %ఎశ్రీఎ% ల విజయం తొని బోని కొట్టి రాష్ట అధికారం చేపట్టిన టిడిపి లాగే రానున్న ఎన్నికలలో బిజెపి గెలుపు ఖాయం అని అన్నారు. ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ మోడీ పవర్ దేశం మొత్తం నడుస్తుండగా తెలంగాణ రాష్ట్రంలో పట్టభద్రుల బాధ్యతగా ఎమ్మెల్సీ మంచి సేవ భావం కలిగిన %తీ% ఫౌండర్ అధినేత అంజిరెడ్డిని గెలిపించడం బిజెపి గెలుపు పరంపరకు నిలువుటద్దం రాష్ట్రంలో ఎన్నిక ఏదైనా బిజెపి గెలవడం ఖాయమని సంకేతం ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈ ఎన్నికల కోసం బండి సంజయ్ ఎన్నికల గప్రారంభం అయిన రోజూ నుండి కరీంనగర్ లోనే ఉండుకుంటు మా అందర్నీ మరియు అంజిరెడ్డికి దిశానిర్దేశం చేసుకుంటూ ఈ గెలుపుకు బాటలు వేయడం జరుగింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జు,న్ , అడ్వకేట్ రాజ్ కుమార్, పిన్నింటి హన్మండ్లు ,, వాసం మల్లేశం యాదవ్ ,గుడిసె మనోజ్,,, జవ్వాజి శేఖర్,సగ్గు రాహుల్, వివేక్ రెడ్డి నేరెళ్ల సాయి ,బిల్లా కృష్ణా హరి,, బుర్ర మనీష్,, తడుక రాజు, అన్నం నర్సయ్య, గొట్టం వెంకటేష్,,యశ్వంత్, రూరల్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్థలాన్ని గురుకుల పాఠశాలకు కేటాయించాలి



**-నవతెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్...**

**జమ్మికుంట, మర్చి6(మనవార్త )**

జమ్మికుంట పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 647 సర్వే నెంబర్లో గల భూమిని గురుకుల పాఠశాలకు కేటాయించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నవ తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ మాట్లాడుతూ 1980లో అప్పటి ప్రభుత్వం జమ్మికుంట గ్రామపంచాయతీ పాలకవర్గం విద్యార్థుల భవిష్యత్తు ను గుర్తుపెట్టుకుని రేపటి తరానికి ఒక మంచి విద్యార్థులు ఉండాలని భావించి అప్పటి సర్పంచ్ కృష్ణంరాజు మరియు పాలకవర్గం శ్రీనివాసా ఇంగ్లీష్ మీడియం పాఠశాల వ్యవస్థాపకులు కీర్తిశేషులు కాంతారావు కి 35 సంవత్సరాల లీజు అగ్రిమెంట్ తో రెండు ఎకరాల భూమిని కేటాయించడం జరిగింది. కాంతారావు మరణించినాక శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాల మూసివేయడం జరిగింది. ఇదే అదునుగా గత ప్రభుత్వంలో ముఖ్య భూమిక పోషించినటువంటి మున్సిపాలిటీ నాయకులు ప్రభుత్వం తమది అని భావించి ఖాళీగా ఉన్నటువంటి ఆ భూమిని క్రయ,విక్రయాలు చేయడం జరిగింది. విద్యార్థి సంఘాలుగా మేము పలుమార్లు రెవెన్యూ మరియు మున్సిపాలిటీలో దరఖాస్తు పెట్టడం ద్వారా ఆ భూమి దొంగల చేతులకు పోకుండా ఆగింది. మళ్లీ తిరిగి ఇప్పుడు ఆ భూమిని కొనుగోలు, అమ్మకాలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారనే సమాచారంతో ఈ భూమిని కలెక్టర్ ఎంక్వయిరీ చేసి సంబంధిత అధికారులను కేటాయించి ఆ భూమిని కాపాడి ఆ స్థలంలో గురుకుల పాఠశాల కానీ వసతి గృహాలకు గాని కేటాయించాలని కోరుతున్నాము అని అన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్, బీజేపీ చీకటి రాజకీయలతోనే బీజేపీ విజయం



**జమ్మికుంట, మర్చి6(మనవార్త )**
జమ్మికుంట పట్టణంలో భాగంగా టిపిసిసి ఒబిసి సెల్ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ చిన్నింటి నాగేంద్ర మాట్లాడుతూ ఇటీవల జరిగిన టీచర్స్, గ్రాడ్యువేట్ ఎన్నికల్లో బీజేపీ గెలవడం బీజేపీ, బిఆర్ఎస్ చీకటి రాజకీయలతోనే జరిగిందని అన్నారు.కాంగ్రెస్ ఓటు బ్యాంకు ఎక్కడా చెక్కు చెదరలేదు, గత పదేళ్ళలో బిఆర్ఎస్ చేసిన అడ్డగోలు అవినీతి తో కేసీఆర్ కుటుంబం అనేక కేసులలో ఉంది, దీంతో క్విడ్ ప్రో కో పద్ధతిన బిఆర్ఎస్, బీజేపీ లు వారి వారి లాభాల కోసం పని చేస్తున్నాయని అన్నారు.గత పార్లమెంట్ ఎన్నికల ముందు నుంచే ఈ ఒప్పందాలు అమలు అవుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికలలో కూడా బిఆర్ఎస్ పూర్తిగా లోపాయకారి ఒప్పందం తో బీజేపీకి మద్దతు ఇవ్వడం వల్లనే బీజేపీ 8 సీట్లు గెలిచిందని అన్నారు.అందులో భాగంగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ 22 మంది ఆ ప్రాంతంలో ఎమ్మెల్యేలు ఉన్న కూడా పోటీకి దూరంగా ఉండి బీజేపీని గెలిపించింది.ఇది తాత్కాలిక విజయమే. రాబోయే ఎన్నికలల్లో బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు



**హసన్ పర్తి మార్చి 06(మనవార్త ప్రతినిధి ):**త్రాగు నీటి ఎద్దడి నివారణకు రాబోయో వేసవి కాలం దృష్ట్యా, చేతి పంపులు మరమ్మత్తు చేవట్టి, వినియోగంలోకి తీసుకవస్తున్నట్లు ఆర్ డబ్ల్యూఎస్ ఎఇ ఆకునూరి మురళి తెలిపారు.హసన్ పర్తి మండల పరిషత్ కార్యాలయం ఎదుట గల కుంటుపడిన చేతి పంప్ ను ప్రజల సౌకర్యార్థం,ఇంజనీరింగ్ సిబ్బందితో మరమ్మత్తు చేపించి, వాడుకలోకి తెచ్చామని పేర్కొన్నారు.గ్రామాల్లో చేతి పంప్ లు పని చేయనట్లైతే, తమ దృష్టికి తీసుక వచ్చినట్లైతే, హుటా హుటీన మరమ్మత్తు చేపట్టి, త్రాగు నీటి వసతి కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు.

## జన్నారం మండలం బిజెపి విజయోత్సవ ర్యాలీ




**జన్నారం , మార్చి 06,(మన వార్త రిపోర్టర్ మధు చారి )**జన్నారం మండలం లోని బిజెపి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి మలక కొమరయ్య విజయం సాధించారు అందువలన జన్నారంలో మండల అధ్యక్షుడు మధుసూదన్ ఆధ్వర్యంలోరావు ర్యాలీ చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా కార్యదర్శి కొంతం శంకరయ్య ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బద్రి నాయక్ మండల కిషన్ మోర్చా అధ్యక్షుడు బెడద గోపాల్ మండల మాజీ అధ్యక్షుడు గోలిచంద్ మండల ఎస్టి మోర్చా అధ్యక్షుడు గోడ తిరుపతి మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ బుర్ర గద్ద జగన్ గాజుల దేవేందర్ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సామల్ల లక్ష్మీరాజ్యం అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఆశ్రమ వాసుకి వీడ్కోలు పలుకుతున్న నిర్వాహకులు నర్సయ్య గౌడ్



**గంభీరావుపేట మార్చి 6 మన వార్త ప్రతినిధి గుండెపోటుతో మా అనాథ వృద్ధాశ్రమ వాసి మృతి..**
గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాథ అభాగ్యుల వృద్ధాశ్రమంలో గురువారం గోగు వంజరి విట్టల్ (77) గుండెపోటుతో మృతి చెందాడు. గత నాలుగు సంవత్సరాల నుండి వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొంది వృద్ధాశ్రమంలో కుటుంబ సభ్యుని వలె కలిసిమెలిసి ఉండి ఈరోజు అకస్మికంగా మృతి చెందడం పట్ల వృద్ధాశ్రమంలోని వృద్ధులు కన్నీటి పర్వతమయ్యారు. ఇప్పటివరకు ఆశ్రమంలో ఆశ్రయం పొంది 30 మంది మృతి చెందారని నిర్వాహకులు మల్లుగారి నర్సయ్య గౌడ్ తెలిపారు.

## మొక్కజొన్న పంట వేసిన రైతులు జాబితా చూడండి



**ములుగు మార్చి 6 మనవార్త**
ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము ములుగు జిల్లాలో మొక్కజొన్న విత్తనోత్పత్తికి సంబంధించి నష్టపోయినటువంటి రైతుల యొక్క క్షేత్ర పరిశీలన చేసి వ్యవసాయ శాఖ తరపున నష్టపోయిన రైతుల జాబితా తయారుచేసి సంబంధిత గ్రామపంచాయతీలలో ఎమ్మార్వో ఆఫీస్ లో,వ్యవసాయ శాఖ కార్యాలయంలో గురువారం రోజు నుండి వారం రోజులపాటు ప్రదర్శించటం జరుగుతుంది.ఇట్టి జాబితాలో ఎవరైనా అనర్హులు ఉన్నట్లయితే వ్యవసాయ శాఖ దృష్టికి తీసుకొచ్చినట్టు అయితే అదేవిధంగా ఎవరైనా అర్హులు ఈ జాబితాలో పొందుపరచలేకపోతే అట్టి రైతులు మీ సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారి దగ్గర మీ యొక్క వివరములు ఇచ్చినచో వారి వివరాలు కూడా ఈ జాబితాలో పొందుపరిచి వారికి నష్టపరిహారం ఇచ్చుటకు జిల్లా కలెక్టర్ సంబంధిత విత్తన కంపెనీ యొక్క యాజమాన్యంతో మాట్లాడి నష్టపోయినటువంటి రైతులకి నష్టపరిహారం ఇప్పించడం జరుగుతుంది. కావున రైతు సోదరులందరూ మాతో సహకరించవలసిందిగా వి. సురేష్ కుమార్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పత్రిక ప్రకటనలో తెలిపారు.

## ఆయుర్వేద వైద్యం పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తి అరెస్ట్



**గంభీరావుపేట మార్చి 6 మన వార్త ప్రతినిధి**
రిమాండ్ కి తరలింపు.గ్రామాల్లో సంచరించే అనుమానిత వ్యక్తుల సమాచారం పోలీస్ కి అందించండి.సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి.నిందుతుని వివరాలు.అజయ్ గిరీష్ , వయస్సు :-20 సం"లు,,%=/శీ% జనతా కాలనీ, నగిరెగరే గ్రామం ,గౌరీబిందనూర్ తాలూకా ,చిక్కబల్లాపూర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రం.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.కర్ణాటక రాష్ట్రనికి చెందిన అజయ్ అనే వ్యక్తి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో మోటర్ సైకిల్ పై సంచరిస్తూ పలు జిల్లాల్లోని గ్రామాలలోని అనారోగ్యానికి గురైన అమాయకమైన ప్రజల వద్దకు వెళ్లి వారికి ఉన్నటువంటి పక్షవాతం, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నాయని చెప్తూ ఆయుర్వేద వైద్య చికిత్స చేసి తగ్గిస్తాఅంటూ నమ్మించి ఆయుర్వేద వైద్య కోసం వారివద్ద నుండి పెద్ద మొత్తంలో 10వేల నుండి 50 వేల వరకు డబ్బులు వసూలు చేసి మళ్ళీ వచ్చి వైద్యం చేస్తా అంటూ వెళ్లిపోయేవాడు నమ్మ పలికి అక్కడి నుండి వెళ్లి పోయి అమాయకమైన ప్రజలను మోసం చేస్తుండవాడు.తెలుగు రాష్ట్రాలలో అనంతపూర్,మహబూబ్ నగర్ , నారాయణఖేడ్ ,రంగారెడ్డి ,నిజామాబాద్,కరీంనగర్ జిల్లాలోని వివిధ గ్రామాల్లో నిందితుడు సంచరిస్తూ అమాయకమైన ప్రజలను ఆయుర్వేద వైద్యం పేరుతో మోసాలకు పాల్పడుతుండే వాడు అదేవిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ పట్టణ పరిదిలోని శాత్రాజు పల్లి,ముస్తాబాద్ మండల పరిధిలోని బద్నకల్, వెంకట్రావుపల్లి మరియు గంభీరావుపేట్ మండలం లోని లింగాన్నపేట గ్రామనికి చెందిన కొడిమోజు లక్షమి ప్రభాకర్ వద్దకు తేది: 12-11-2024 రోజున నిందితుడు వెళ్లి ఆమె భర్తకి పక్షపాతం ఉన్నదని తెలుసుకొని ఆమె ఇంటికి వెళ్లి ఆమెకి లేనిపోని మాయ మాటలు చెప్పి నీ భర్తకి పక్షపాతం నయం చేస్తా అని నమ్మించి ఆమె దగ్గర నుండి 20 వేల రూపాయలు ఫోన్ పే చేయించుకొని ఆమె వద్ద ఉన్న కొత్త దుబాయి దుప్పటను తీసుకొని మళ్ళీ వస్తా ఇంకా కొన్ని మందులు తెస్తా అని నమ్మించి అక్కడి నుండి వెళ్లి పోయినాడు.ఇలా వివిధ గ్రామాలలోని ప్రజలను నమ్మించి మొత్తం సుమారుగా 5 నుండి 6 లక్షల రూపాయలను మోసం చేసి మళ్ళీ ఈ రోజు ఎవరైనైన మోసం చేయడానికి ఉన్నరా అని గంభీరావుపేటలో తిరుగుచుండా పోలీసు వారు పెట్రోలింగ్ చేస్తుండగా పోలీసు వారికి అనుమానం వచ్చి పట్టుకొని విచారించగా నిందితుడు ఒప్పుకొనగా నిందితుడిని రిమాండ్ కి తరలించడం జరిగిందని డిఎస్పీ తెలిపారు.నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యం ప్రదర్శించిన ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, పిసి శ్రీనాథ్ లను డిఎస్పీ అభినందించారు.

## ఆస్తిపన్ను చెల్లించని మొండి బకాయిలపై కల్వకుర్తి మున్సిపల్ అధికారులు కఠిన చర్యలు



**మార్చ్ 6 మన వార్తా ప్రతినిధి.**
కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఫంక్షన్ హాల్స్ మరియు కమర్షియల్ భవనాలు షాపింగ్ కాంప్లెక్స్ లు ఆస్తి పన్ను చెల్లించని మొండి బకాయి దారుల భవనాలకు తాళం వేయడం మరియు వారి భవనాల ముందు దండోరా వేయించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు జె.ఎల్.బి.రోడ్ లో ఉన్న మహమ్మద్ ఉనీషా బేగం ఇంటిముందు దండోరా వేయించడం జరిగింది.అలాగే కుమారస్వామి షాపుకు సంబంధించిన ఆస్తి పన్ను చెల్లించనందున తాళం వేయడం జరిగింది. కల్వకుర్తి పట్టణ పరిధిలోని కమర్షియల్ వ్యాపారస్తులు వారి భవనములకు సంబంధించిన ఆస్తి పన్నులు చెల్లించకపోగా వారి వ్యాపారమునకు సంబంధించిన ట్రేడ్ లైసెన్సులు తీసుకోనందున దేవరకొండ రోడ్ లో జై మాత హార్డ్ వైర్ షాప్ కు బాలస్వామి గౌడ్ కు సంబంధించిన పాత ఇనుము దుకాణమునకు మరియు హైదరాబాదు రోడ్డులో గల వారాహి హెూటల్ పక్కనే ఉన్న టైల్స్ గ్రానైట్ షాపులకు తాళాలు వేయడం జరిగింది. కల్వకుర్తి పట్టణ పరిధిలోని ఎవరైనా ఆస్తి పన్ను చెల్లించకుండా బకాయి పెడితే ట్రేడ్ లైసెన్సులు తీసుకోకపోతే వారి భవనముల ముందు దండోరా వేయించడం భవనాలను సీజ్ చేయడం జరుగుతుందనీ మంచినీటి కుళాయి కనెక్షన్ తొలగించబడుతుందనీ మరియు తెలంగాణ పురపాలక చట్టం 2019 ప్రకారం చర్యలు తీసుకున్న బడతాయని హెచ్చరించడం జరిగింది.మున్సిపాలిటీ పరిధిలో బకాయి ఉన్న ఆస్తి పన్ను చెల్లించాలని మరియు వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ పొందాలని మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరడం జరిగింది.

## లక్షెటిపేటలో ఎమ్మెల్సీల గెలుపుతో బిజెపి సంబరాలు



**లక్షెట్టిపేట, మార్చి 06 (మన వార్త రిపోర్టర్ మధు చారి)**ఉమ్మడి అదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎన్నికలలో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్కా కొమురయ్య విజయం సాధించడంతో అంబేద్కర్, తెలంగాణ తల్లి, చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం టపాసులు పేల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు హరిగోపాల్ మాట్లాడుతూ.. బీజేపీకి ఓటు వేసి గెలిపించిన టీచర్లకు, గ్రాడ్యుయేట్లకు కృతజ్ఞతలు తెలియ జేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అధికారం లోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగిరెడ్డి హేమంత్ రెడ్డి, సామ వెంకటరమణ, సీనియర్ నాయకులు రమేష్ జైన్, నరేష్ జేన్, తమ్మినేని శ్రీనివాసు, గురువయ్య, కోమాకుల రవి, ముష్కం గంగన్న, బొక్కనపెల్లి సతీష్, మంద రాజేందర్, వేణుగోపాల్, తగరపు గంగయ్య, వేముల మధు, కానగంటి మల్లయ్య, బొప్పు కిషన్, బుద్ధి సిద్ధార్థ, సమరసింహ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు



**గజ్వేల్ మార్చు 06(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద బిజెపి నాయకులు కరీంనగర్, మెదక్ నిజామాబాద్, అదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం సాదించడంతో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపికి విజయం కట్టబెట్టిన ఉపాధ్యాయులకు, పట్టబదులందరికీ ధన్యవాదాలు అని రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి అందిస్థానాలు కైవసం చేసుకుంటుందని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కాదని ప్రజలు బిజెపి కె మద్దతు తెలపడంపై ప్రజలు బిజెపి వైపే ముగుచూపుతున్నారననే దానికి నిదర్శనమని అన్నారు. తెలంగాణలో ఏ ఎన్నిక జరిగిన బిజెపి విజయ విజయ డంక మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో యేల్లు రామిరెడ్డి, ఉప్పల మధుసూదన్, జశ్వంత్ రెడ్డి, ఏర్పుల వెంకటరమణ, పెడిచెడ్ వెంకటరెడ్డి, రామచంద్ర రెడ్డి, కొన్నే రాజిరెడ్డి, టేకులపల్లి రామ్ రెడ్డి, చిలువేరి జనార్ధన్, శశిధర్ రెడ్డి, లక్ష్మీ నరసింహ రెడ్డి, ఏగొండ, గర్నెపల్లి కృష్ణమూర్తి,సూర్యరావు, పెండ్యాల శ్రీనివాస్, బారు అరవింద్, ఐల మహేందర్, కొన్నే రాజశేఖర్ రెడ్డి, పంజాల వెంకట్ గౌడ్, మంద వెంకట్, దేవేందర్, సురేష్,రమేష్,గణపతి, బయ్యారం నరసింహారెడ్డి, రవి,కహిత రవీందర్ రెడ్డి, గుర్రం శ్రీధర్, రెక్సీ గౌడ్, శేఖర్ గౌడ్, బైరి రవి,మంతూరి మమత,సరిత, సుమతి, భక్తమాల, నరసింహ చారి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.